
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 311 | హైదరాబాద్ | శనివారం | 27 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-








## - సీఎం రేవంత్

## స్థానిక ఎన్నికల ప్రక్రియ

# వేగవంతం చేయండి

**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై26:** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభించడానికి ఉన్న ఆటంకాలు ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) నూతన ఓటర్ల జాబితా రావాల్సి ఉందని అధికారులు తెలిపారు. అందుకు ఎంత సమయం పడుతుందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఇప్పటికే రెండు రాష్ట్రాలకు ఈసీఐ జాబితా పంపిందని, మనతో పాటు మరో ఆరు రాష్ట్రాలకు మరో వారంలో జాబితాలు పంపిస్తుందని అధికారులు సమాధానమిచ్చారు.జాబితా రాగానే వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వారంలోపే ఆయా స్థానిక సంస్థలకు తగినట్లు ఓట్లర్ల జాబితాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రిజర్వేషన్లకు సంబంధించి బీసీ కమిషన్ సైతం నిర్దిష్ట గడువులోగా తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి జానా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, వేముల శ్రీనివాసులు, సంగీత సత్యానారాయణ, అజిత్ రెడ్డి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

## కార్గిల్ అమరవీరులకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి



**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,జూలై26:** భారత భూభాగాన్ని ఆక్రమించాలని ప్రయత్నించిన పాకిస్థాన్ సేనలను తరిమికొట్టిన భారత సైన్యం వీర పరాక్రమానికి ప్రతీక కార్గిల్ యుద్ధం..ఆ విజయ గాథకు నేటితో సరిగ్గా పాతికేళ్లు. ఈ నేపథ్యంలో నాటి యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ నివాళు లర్పించారు.**రాష్ట్రపతి నివాళులు...** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ఎక్స్ వేదికగా అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ”మన సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక విజయగాథ. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన ప్రతి జవాన్‌కు నివాళులర్పిస్తున్నా. వారి త్యాగం, శౌర్యం నుంచి దేశ ప్రజలంతా స్ఫూర్తి పొందుతారు. జై హింద్. జై భారత్” అని రాష్ట్రపతి రాసుకొచ్చారు. **కార్గిల్‌లో మోదీ...** కార్గిల్‌లోని ద్రాస్‌లో గల యుద్ధవీరుల స్మారకాన్ని ప్రధాని మోదీ నేటి ఉదయం సందర్శించారు. యుద్ధంలో ప్రాణాలర్పించిన వీర సైనికులకు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అమర జవాన్ల సతీమణులు, కుటుంబసభ్యులతో ప్రధాని కొద్దిసేపు ముచ్చటించారు. **ఢిల్లీలో రాజనాథ్ సింగ్...** ఇక, ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమర జవాన్లకు నివాళులర్పించారు. అలాగే ద్రాస్‌లోని కార్గిల్ యుద్ధ స్మారకం వద్ద చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ అంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాలను వృథా కానివ్వబోమని అన్నారు.

## ఈ నీతి ఆయోగ్‌ని ఆపండి : మమతా బెనర్జీ



**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,జూలై26:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్రవారం నాడు నరేంద్ర మోడీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (NDA) ప్రభుత్వం 2015లో స్థాపించబడిన 'నీతి ఆయోగ్' ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల ప్రణాళికను రూపొందించే ప్రణాళికా సంఘాన్ని తిరిగి తేవాలని డిమాండ్ చేశారు.“ఈ నీతి ఆయోగ్‌ని ఆపండి. సమావేశాలు ఏర్పాటు చేయడం తప్ప మరేమీ చేయడం లేదు. ప్రణాళికా సంఘాన్ని తిరిగి తీసుకురండి” అని బెనర్జీ రాజధానిలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగే నీతి ఆయోగ్ సమావేశానికి హాజరయ్యేందుకు ముందు రోజు చెప్పారు.

## ఆగస్టు 2 వరకు ప్రభుత్వానికి

# డెడ్‌లైన్: కేటీఆర్



- కాళేశ్వరం పంపులు ఆన్ చేసి ప్రాజెక్టులు నింపాలి
- లేదంటే కేసీఆర్ ఆధ్వర్యంలో 50వేల మంది రైతులతో వచ్చి మేమే పంపులు ఆన్ చేస్తాం
- కేటీఆర్ బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్టిమేటం
- కన్నెపల్లి పంప్ హౌస్, మేడిగడ్డను సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల బృందం

**తెలంగాణవీణ/మహాదేవపూర్,జూలై26:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు ఆగస్టు 2 లోగా పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీరందించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం, మాజీ ప్రజా ప్రజలతో కలిసి శుక్రవారం కాలేశ్వరం కన్నెపల్లి, మేడిగడ్డను సందర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఈ ఆగస్టు 2లోపు కన్నె పెల్లి లక్ష్మీ పంప్ హౌస్ లోని పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీరందించకపోతే తెలంగాణ రాష్ట్రం మొత్తంలో 50వేల మంది రైతులతో కలిసి ప్రాజెక్టు వద్దకు వెళ్లి మేమే పంపులు ఆన్ చేసి రైతులకు నీరందేలా చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు నినందించకుండా రైతులపై కక్ష సాధింపు చర్యకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పగా ప్రతీకారం ఉంటే కేసీఆర్ తో చూసుకోవాలని, కానీ అమాయకులైన రైతుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారని ప్రశ్నించారు. బ్రహ్మాండమైన ప్రాజెక్టు నిర్మించి ఇస్తే వాటిని ఉపయోగించుకోకుండా లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారన్నారు.

## రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం..ఎల్ఆర్ఎస్ కొత్త విధివిధానాలు..!




## రుణమాఫీ సరే. వడ్డీ డబ్బులేవి. రేవంత్‌ను నిలదీసిన హరీశ్ రావు

- రుణ మాఫీ జాప్యంతో కొండలా పెరిగిన మిత్తిరైతులకు కొత్త సమస్యలు
- కొసరు కడితేనే రుణమాఫీ అంటూ బ్యాంకులు వేధింపులు
- ఆ సంగతి చూడమంంటూ రేవంత్‌కు హరీశ్ ట్విట్



# విద్యార్థులకు షూ పంపిణీకి సీఎం రేవంత్ శ్రీకారం..



**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై26:** జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం తమ నివాసంలో ప్రారంభించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో చదువుతోన్న సుమారు 27వేల మంది విద్యార్థులకు ఉచితంగా షూ అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సేవలను ముఖ్యమంత్రి అభినందించారు.

# ధరణిపై రేవంత్ సమీక్ష




**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై26:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ధరణిపై నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి, తెలంగాణ సీఎస్ శాంతికుమారి, కోదండరెడ్డి, కే కేశవరావు పాల్గొన్నారు. ధరణిలో సమస్యలు, మార్పులు – చేర్పులు ఇతర అంశాలపై సమీక్ష జరిపారు. సీఎం మాట్లాడుతూ ధరణి సమస్యల పరిష్కారానికి లోతుగా అధ్యయనం చేయాలన్నారు. శాశ్వత పరిష్కారం చేపట్టాలని సూచించారు. సవరణల వల్ల కొత్త సమస్యలు రాకుండా చూడాలన్నారు. మార్పులు, చేర్పులపై ప్రజాభిప్రాయం, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వారి అభిప్రాయాల మేరకు సమగ్ర చట్టం తేవాలన్నారు. అవసరమైతే అసెంబ్లీలో ధరణిపై చర్చ చేపడదామన్నారు.జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం. జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహ, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులే కీలకం: సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై26:** తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులే కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వట్టినాగులపల్లిలో రాష్ట్ర విపత్తు నిర్వహణ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆత్మస్థైర్యం దెబ్బతిన్నదని ఆరోపించారు. యువత అంతా ఉద్యోగ, ఉపాధి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కూడా నిరుద్యోగమే కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 90 రోజుల్లోనే 31వేల పైచిలుకు ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేశామని తెలిపారు. అందరి ప్రాణాలు కాపాడటంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర కీలకమని అన్నారు. పాసింగ్ అవుట్ పరేడ్‌లో 483మంది ఉద్యోగులు శిక్షణ పొందితే అందులో 90శాతం మంది యువకులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు కావడం సంతోషకరమన్నారు. ప్రజల ఆలోచనలు వినడం ప్రజా ప్రభుత్వం విధానమని స్పష్టం చేశారు.రాష్ట్ర బడ్జెట్‌లో కూడా విద్యా, వ్యవసాయ రాంగాలకు అత్యంత ప్రాధాన్యం కల్పించామన్నారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వాస్తవాలను అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందిచామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీఖునే వేతనం అందుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



# రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం..ఎల్ఆర్ఎస్ కొత్త విధివిధానాలు..!

**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై26:** తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన "లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం"(LRS) అమలుపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలపై తీవ్ర భారం పడనుందంటూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో విమర్శించిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త విధివిధానాలు (LRS Guidelines) తీసుకురావాలని యోచిస్తోంది. ఈ మేరకు.. ఎల్ఆర్ఎస్ అమలుపై సచివాయలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాల కసరత్తుపై సమీక్షించారు. ఎల్ఆర్ఎస్ అమలు కోసం కొత్త జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని అధికారులకు భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ఎల్ఆర్ఎస్‌ను పకడ్బందీగా అమలు చేయాలని భట్టి విక్రమార్క అధికారులు సూచించారు. ఈ ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 39 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని..



వీలైనంత వేగంగా పరిష్కరించాలని అధికారులకు భట్టి సూచించారు. జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని.. సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని భట్టి సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, రిజిస్ట్రేషన్ల శాఖ ముఖ్యకార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.మరోవైపు.. ధరణి పోర్టల్‌లో సమస్యలు, మార్పులు చేర్పులతో పాటు ఇతర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ధరణి సమస్యల పరిష్కారానికి లోతుగా అధ్యయనం చేయాలని.. సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. సవరణల వల్ల కొత్త సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధరణి పోర్టల్ విషయంలో మార్పులు, చేర్పులపై ప్రజాభిప్రాయం, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి.. వారి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. వారి అభిప్రాయాలు, సూచనలు ఆధారంగా సమగ్ర చట్టం తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. ధరణిపై అవసరమైతే అసెంబ్లీలో చర్చ చేపడదామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, కోదండరెడ్డి, కె.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట బిడ్డ ఆర్యన్ రోషన్ ఐఐటీలో చేరుతాడిక..

**- సెమిస్టర్ ఫీజుతోపాటు ల్యాప్ టాప్ అందించిన కలెక్టర్**

**- పేదింటి పిల్లల చదువులకు ప్రజాప్రభుత్వం చేయూత**

**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై26:** చిన్నప్పుడే తండ్రిని కోల్పోయినా, కూలీ పనులు చేసే తల్లి అండతో, సోషల్ వేల్ఫేర్ విద్యా సంస్థల్లో చేరి, చదువుల్లో రాణించి దేశంలోనే ప్రతిష్టాత్మక ఐఐటీలో సీటు సాధించిన సిద్దిపేట జిల్లా బిడ్డ ఆర్యన్ రోషన్ కు ప్రజాప్రభుత్వం అండగా నిలిచింది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నకిరేకొమ్ముల గ్రామానికి చెందిన బి.ఆర్యన్ రోషన్ కోహెడలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో చదివాడు. పదవ తరగతిలో 10/10 జీపీ, ఇంటర్ లో 93.69 మార్కులు తెచ్చుకొని, జేఈఈ ర్యాంకు ద్వారా తిరుపతి ఐఐటీలో సీటు సాధించాడు. పేదరికం కారణంగా ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్న ఆర్యన్ రోషన్ గురించి వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా యంత్రాంగం స్పందించింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి శుక్రవారం నాడు ఆ విద్యార్ధిని కలెక్టరేట్ కార్యాలయానికి పిలిపించారు. ఐఐటీ తిరుపతిలో




కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లో సీటు పొందిన ఆర్యన్ రోషన్‌కు సెమిస్టర్ ఫీజు నిమిత్తం రూ.36,750 చెక్కును అందజేశారు.అలాగే చదవు అవసరాల నిమిత్తం రూ. 40,500 విలువైన ల్యాప్ టాప్ ను కూడా కొనిచ్చారు. భవిష్యత్తులోనూ ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని, ఐఐటీలోనూ రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థి ఆర్యన్ రోషన్ కు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఇతర అధికారులు కూడా ఉన్నారు.

# రుణమాఫీ సరే. వడ్డీ డబ్బులేవి. రేవంత్‌ను నిలదీసిన హరీశ్ రావు

**- రుణ మాఫీ జాప్యంతో కొండలా పెరిగిన మిత్తిరైతులకు కొత్త సమస్యలు - కొసరు కడితేనే రుణమాఫీ అంటూ బ్యాంకులు వేధింపులు - ఆ సంగతి చూడమంంటూ రేవంత్‌కు హరీశ్ ట్వీట్**


**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై26:** తెలంగాణలో రైతుల రుణమాఫీ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ తొమ్మిదో తేదీన రుణమాఫీ చేస్తామని చెప్పి ఏడు నెలల కాలయాపన చేసింద న్నారు. దీంతో, రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. డిసెంబర్ తొమ్మిదో తేదీన రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పారన్నారు. ఏడు నెలల తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని రేవంత్ దృష్టికి తెచ్చారు. ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణ మాఫీ చేస్తామని



బ్యాంకర్లు వేదిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు, వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని రైతులు బాధపడుతున్నారని పేర్కొన్నారు.**ఇదుగో రైతుల ఇబ్బందుల చిట్టా ..** ప్రభుత్వం తక్షణం స్పందించి, డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామని, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రేవంత్ ను కోరారు హరీశ్ . ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలానికి చెందిన ఒక రైతు క్రాప్ లోన్‌ను, రూ.9వేలు మిత్తి కట్టించుకున్నాకే క్లోజ్ చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. తనకు రైతులు పంపిన విజ్ఞప్తులను పరిశీలనకు పంపుతున్నానని, వాటిని వెంటనే పరిష్కరించాలని సిఎంను కోరారు.

# ఆగస్టు 15 తర్వాత ఉద్యోగులకు డీఏ ప్రకటిస్తాం : సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి

**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై26:** రైతు రుణమాఫీ పూర్తయిన వెంటనే ఆగస్టు 15 తర్వాత ఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయి ఉన్న డీఏను ప్రకటిస్తామని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలిపారు. బకాయి ఉన్న డీఏల్లో ఒకటా, రెండా ఎన్ని ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి నిర్ణయిస్తారని తెలిపారు. యూఎస్పీ, జాక్టో, టీటీజేఏసీ తదితర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో శుక్రవారం నాడు వేం నరేందర్ రెడ్డి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా బదిలీలు, పదోన్నతుల్లో ఏర్పడిన సమస్యలపై అప్పీలును సత్వరమే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కోరారు. ఇందుకు సీఎం సలహాదారు సానుకూలంగా స్పందించారు. దీనిపై అధికారులను ఆదేశిస్తామని చెప్పారు.అన్ని సంఘాలు చర్చించి ప్రాధాన్యత క్రమంలో సమస్యల జాబితాను ఉమ్మడిగా రూపొందించి ఇవ్వాలని ఈ సందర్భంగా సంఘాల ప్రతినిధులకు వేం నరేందర్ రెడ్డి సూచించారు. మూడు జేఏసీల ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించి సాధ్యాసాధ్యాలపై చర్చించిన ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించుకుందామని తెలిపారు.



# మరో నాలుగు రోజులు భారీ వర్షాలు.. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై26:** రాష్ట్రంలో వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం మరోసారి వర్షం హెచ్చరికలు జారీచేసింది. మరో నాలుగు రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.ముఖ్యంగా నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మెదక్‌లో ఈదురుగాలలతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు జగిత్యాల, మెదక్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ, జనగాం, వరంగల్, మహబూబాబాద్, నాగర్‌కర్నూలు, వనపర్తి జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీ చేసింది.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. గత 24 గంటల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లిలో అత్యధికంగా 5.76 సెం.మీ వర్షపాతం నమోదైంది.



తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

తెలంగాణవీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# జనరల్

శనివారం 27 జూలై 2024



## డిఇఓ విజయ కుమారిని సత్కరించిన ఉపాధ్యాయులు





**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్ పల్లి లో ,రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ 1927 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వి ఎస్ ఎస్ శర్మ ఆధ్వర్యంలో, రాష్ట్రం లోని భాషా పండితుల,పి ఈ టీ ల పదోన్నతులు నిర్విఘ్నంగా పూర్తి చేస్తూ, పదోన్నతులు కల్పించడంలో ఎలాంటి ఆటంకం లేకుండా భాషా పండితులకు న్యాయం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, జిల్లా విద్యాధికారి విజయ కుమారి కి పదోన్నతులు పొందిన వారు కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, డిఇఓ విజయ కుమారి ని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు, అదేవిధంగా పదోన్నతులు రాని భాషా పండితులకి త్వరలో అప్గ్రేడేషన్ పూర్తి అయ్యే విధంగా సహకారం అందించాలని కోరిన ఉపాధ్యాయులు,ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శర్మ తో పాటు, ఏ ఎమ్ ఓ రవీంద్ర, రాజు , మాణిక్యం, సుజాత ,కృష్ణ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమ కోసం బడ్జెట్‌లో లేకపోవడం బాధాకరం

**- వికలాంగుల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు వినయ్**



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురు వారం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమం కోసం బడ్జెట్ పెట్టకపోవడం చాలా బాధకారం అని మేడ్చల్ మల్కాజి గిరి వికలాంగుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్ ఆరోపిం చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ .కొత్త పెన్షన్ల ఉసు లేదని, పెంచిన పెన్షన్లు ఎప్పటి నుండి ఇస్తారో చెప్పలేదని అన్నా రు. వికలాంగుల సంక్షేమం కోసం కనీసం రూ.50.000 వేల కోట్లు విడుదల చేస్తారేమో అనుకున్నాం కేవలం 2.756 వేల కోట్లు రాష్ట్రం మిథానికిందరిపోతయా ప్రభుత్వం చెప్పాలి. తక్షణమే వికలాంగుల సంక్షేమం 50.000 వెలు కోట్లు విడు దల చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ డిమాండ్ చేశారు .వికలాంగులకు ఉద్యోగాలు ఇవ్వరు లయన్స్ ఇవ్వరు పెన్షన్లు సక్రమంగా ఇవ్వరు.అటు కేంద్ర ప్రభుత్వం కూడా బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి తూట్లు పొడిచిందని వాపోయారు.

## శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో చండీ హోమం

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో గల శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో బోనాల పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహా చండీ హోమం ఘనంగా నిర్వహించారు .వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మ వార్లను దర్శించుకుని మహా చండీ హోమంలో పాల్గొన్నారు. హోమం సామగ్రీ ఇప్పించిన దాత మల్కాజిగిరి నివాసి గోక సతీష్ కుమార్, తో పాటు అన్నదానం చేయించిన దాతలు శ్రీమతి సువర్ణ లక్ష్మి , నమిత లు అమ్మవార్లను దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## న్యూ లయోలా హైస్కూల్‌లో ఘనంగా చత్రపతి సాహు మహారాజ్ 150వ జయంతి వేడుకలు



**తెలంగాణవీణ/హనుమకొండ, జూలై 26:** న్యూ లయోలా హై స్కూల్‌లో చత్రపతి సాహు మహారాజ్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చత్రపతి సాహు మహారాజు 150వ జయంతి న్యూ లయోలా స్కూల్ లో నిర్వహించడం జరిగింది. మొదటగాచత్రపతి సాహు మహారాజు చిత్రపటానికి స్కూల్ కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సాహో మర చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సాహు మహారాజు జీవిత చరిత్రను సావు మా రాజుకి చత్రపతి శివాజీ మహారాజుకి ఉన్నటువంటి అనుబంధాన్ని వారి ఇరువురికి జరిగినటువంటి వివక్షను వారు ఈ దేశంలో చేసినటువంటి సేవలను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ముఖ్యంగా సాహు మహారాజు తన సంస్థానమైనటువంటి కొల్హాపూర్ లో మొదటిసారిగా వివక్షత లేకుండా అన్ని కులాలకు సమాన వాటా కల్పించే రిజర్వేషన్లను అమలు చేయడం జరిగింది దీనితో భారతదేశం లోనే మొట్టమొదటిసారిగా రిజర్వేషన్ల సృష్టికర్తగా సాహు మహారాజు చరిత్రలో వారి పేరును సువర్ణ అక్షరాలతో దిగించబడి ఉన్నది వారు చేసినటువంటి సంస్కరణల వలన ఈనాడు బడుగు బలహీన వర్గాలకు చెందినటు వంటి ప్రజలు ముఖ్యంగా మహిళలు చదువుకుంటూ ఉపాధి ఉద్యోగాలు చేస్తున్నారని, మరి కొంత మంది రాజకీయాల్లో కూడా శాసించే స్థాయిని ఎదిగారు అనేదానికి ఉదాహరణ సాగు మా రాజు లాంటి వారి త్యాగాలి ఆనాడు జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజాన్ని ఏర్పాటు చేసి వారు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ బలుగు బలహీన వర్గాలకు సంబంధించినటువంటి ప్రజలకు మహిళలకు విద్యాబుద్ధుల తోటే జ్ఞానం సంపాదించుకొని సమాజంలో సమాన హక్కులు కల్పిస్తాయని చెప్పి పాఠశాలలు పెట్టి ఈ దేశంలోనే ఒక విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలికారు పూలే దంపతులు ఏర్పాటుచేసిన సత్యశోధక సంస్థ ద్వారా ప్రేరణ పొందిన సాహు మహారాజు వారి సంస్థానంలో కొత్త విధానాలను మరియు సంస్కరణలు తీసుకొచ్చి విద్య తోనే సమాన హక్కులని రిజర్వేషన్లను హాస్టల్లో కూడిన వసతి భోజనాలు ఉచితంగా అందిస్తూ ఆనాడే ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని సమాజం పట్ల వారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య కోసం స్కాలర్షిప్ ని ఇచ్చి ప్రోత్సహించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ లక్ష్యాలను తెలుసుకున్న సాహు మా రాజు ఇంకా ఎక్కువగా ప్రోత్సహించి వారిని దేశం కోసం సేవలు చేసేందుకు కృషిచేయమని వెనకాల ఉండి నడిపించడం జరిగింది అలా అంబేద్కర్ ఆ స్థాయికి ఎదగడానికి కారకుల్లో సాహు మహారాజు పాత్ర అమోఘమైనది. ఈనాడు దేశ రాజ్యాంగాన్ని రాసినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యను అభ్యసించి ఈ దేశంలో మార్పులు తీసుకురావడానికి కారణాలైనటువంటి గురువులు పూలే దంపతులు చావు మా రాజు మరెన్నో మహనీయుల పుస్తకాలు చదివిన అంబేద్కర్ ఈ దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని నిర్మించారు కాబట్టే సాహు మహారాజు ఒక గొప్పతనాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం వారికి అత్యున్నతమైన భారతరత్న అవార్డు ఇచ్చి వారిని గౌరవించాల్సిందిగా న్యూ లయోలా స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుకోవడం జరిగింది.

## రైతులకు రుణమాఫీ నిధులు అందక ఇబ్బందులపై అధికారాలతో మాట్లాడిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- స్వయంగా బ్యాంక్ అధికారులు, అగ్రికల్చర్ అధికారులతో మాట్లాడి పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపిన 8 గ్రామాల రైతులు

**తెలంగాణవీణ/హనుమకొండ, జూలై 26:** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన రైతు రుణమాఫీ నిధులు మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ ఖాతాదారులైన రైతులకు అంధకంపోవడంతో బ్యాంక్ వద్ద నిరీక్షిస్తున్న రైతులకు మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అండగా నిలిచారు. విషయం తెలిసిన వెంటనే బ్యాంక్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే ఖాతాదారుల లిస్టును పరిశీలించారు. సిబ్బంది నిర్లక్ష్యం వల్లే నగదు రైతుల ఖాతాల్లో జమ కాలేదని గుర్తించారు. వెంటనే వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు గారితో స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే సరిదిద్దిన రైతుల ఖాతాల లిస్టును రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ అధికారులకు పంపించామని పేర్కొన్నారు. బ్యాంకు పొరపాటు వల్లే రైతులకు నష్టం జరిగిందని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎనిమిది గ్రామాలకు సంబంధించిన 3,625 మంది రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ వర్తించబోతుందని స్పష్టం చేశారు. ఇందులో లక్షలు లోపు పంట రుణాలు తీసుకున్న వారు, రూ.లక్ష 50వేల లోపు పంట రుణాలు తీసుకున్న వారు ఉన్నారని, అదేవిధంగా రెండు లక్షల లోపు, ఆ పైన కూడా పంట రుణాలు తీసుకున్న వారు కూడా ఉన్నారని ఈ మూడు రకాల రైతులకు సంబంధించిన లిస్టులను పరిశీలించి, ఆధార్ నెంబర్ సరిచేసి మళ్లీ రాష్ట్ర ప్రభుత్వానికి రుణమాఫీ కొరకు పంపించడం జరిగిందన్నారు. అర్హులైన రైతుల పేర్లు లిస్టులో లేకపోతే వెంటనే అగ్రికల్చర్ ఆఫీసర్ కు దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు సూచించారు. డిసెంబర్ 9 2023 ఇండియన్ బ్యాంకులో లోను అకౌంటు కలిగి ఉన్నవారికి మాత్రమే రైతు రుణమాఫీ వర్తిస్తుందని పేర్కొన్నారు. అర్హులందరికీ రైతు రుణమాఫీ నిధులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు హామీ ఇచ్చారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత రుణమాఫీ చేయబోతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందే బాధ్యత నేను తీసుకుంటునని భరోసా ఇచ్చారు. ఇక తమ సమస్య తెలిసిన వెంటనే స్వయంగా ఎమ్మెల్యే వచ్చే సమస్య పరిష్కరించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



## సేంద్రీయ ఎరువులను ఉపయోగించి రైతులు అధిక దిగుబడులు పొందాలి..

- రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు






**తెలంగాణవీణ/హనుమకొండ, జూలై 26:** ఆరోగ్యం, పర్యావరణ రక్షణపై పెరుగుతున్న శ్రద్ధ కారణంగా సేంద్రీయ ఎరువులకు ప్రాముఖ్యత పెరుగుతోంది. కావున సహజ వనరులైన సేంద్రీయ ఎరువులను ఉపయోగించి పర్యావరణాన్ని సంరక్షిస్తూ, నాణ్యమైన, అధిక దిగుబడులను రైతులు పొందాలని అన్నారు. సేంద్రియ ఎరువుల ఉత్పత్తులపై హంటర్ రోడ్డులోని డి ఎల్ కె బ్యాంక్వెట్ హాల్ లో స్పిక్ ఫర్టీలేజర్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు పాల్గొని మాట్లాడుతూ.. పంటల దిగుబడి పెంచడానికి, అధిక మోతాదులో కృత్రిమ వనరులైన ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడటం పరిపాటి అయ్యింది. పైర్లకు పోషకాలు అందించడంలో సమతుల్యత పాటించకపోవడం వల్ల నేల ఆరోగ్యం, ఉత్పాదకత తగ్గిపోవడం జరుగుతుంది. అంతే కాక రైతులు పురుగులను, తెగుళ్ళను, పోషక మూలకాల లోప లక్షణాలను గుర్తించడంలో సరైన అవగాహన లేక సస్యరక్షణ మందులను విచక్షణారహితంగా వాడటం వల్ల పండించిన పంటల్లో అధిక మోతాదులో రసాయన అవశేషాలు ఉండటం, పర్యావరణ కాలుష్యం వంటివి వాటిల్లడం జరుగుతోందనీ అన్నారు. అంతే కాకుండా సేంద్రియ ఎరువులపై ఇంత పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్న స్పిక్ ఫర్టిలైజర్ కంపెనీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పిక్ మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ, మార్ఫెడ్ డీఎం శ్యామ్,రీజినల్ మేనేజర్ సుబాన్, డెవలప్మెంట్ మేనేజర్ సురేష్, సహకర సంఘల సీఈఓలు,మార్ఫెడ్, ఒడిసెమ్మేస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సఖి వన్ స్టాప్ కేంద్రాల సేవలపై మహిళలకు అవగాహన కల్పించాలి: కలెక్టర్ పి. ప్రావీణ్య



**తెలంగాణవీణ/హనుమకొండ, జూలై 26:** సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలలో అవగాహన కల్పించడానికి కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. శుక్రవారం ఎక్సైజ్ కాలనీలో ఉన్న హ నుమకొండ జిల్లా సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ సిబ్బందితో మాట్లాడుతూ.. సోషల్ మీడియా ద్వారా సఖి కేంద్రాలు అందిస్తున్న సేవల కు ప్రచారం కల్పించి మహిళలలో అవగాహన కల్పించాలని సూచించారు. సఖి - వన్ స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళలకు తక్షణ సహాయంగా కౌన్సిలింగ్, వైద్య సహాయం,తాత్కాలిక వసతి, న్యాయ సహాయం,పోలీస్ సహాయం అదే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తాత్కాలిక వసతి పొందిన వారికి కిట్ లను కూడా ఇవ్వటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు,హింసల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి వన్ స్టాప్ సెంటర్ కృషి చేస్తుందని అన్నారు. ఈ సఖి కేంద్రాన్ని సంప్రదించడానికి మహిళా హెల్ప్ లైన్,ఆడపిల్లల హెల్ప్ లైన్లు ఉన్నాయని అన్నారు. సఖి కేంద్రాన్ని సంప్రదించుటకు 08702452112 నెంబర్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని బాధితులకు వీడియో కౌన్సిలింగ్ కు ఏర్పాట్లు చేయాలని అన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో సఖి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు వివరిస్తూ గోడపత్రికలు అంటించాలని సూచించారు. సాధ్యమైనంత వరకు స్థానిక ఛానల్స్ లో వీడియోల ద్వారా సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై ప్రచారం చేసి మహిళలకు, బాలికలలో అవగాహన పెంపొందించాలని సూచించారు. అనంతరం సఖి కేంద్రం కొరకు నిర్మిస్తున్న నూతన భవనాన్ని సందర్శించి మిగిలి ఉన్న పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ మధురిమ, సఖి సెంటర్ ఆర్గనైజర్ హైమావతి,రహదారులు భవనాలు శాఖ ఈఈ సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 'ఛలో డిల్లీ పోస్టర్" ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

- ఆగస్టు 6,7 ఛలో డిల్లీ తరలిరావాలని పిలుపునిచ్చిన తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్



**తెలంగాణవీణ/హనుమకొండ, జూలై 26:** ఆగస్టు 6, 7 తేదీల్లో పలు బీసీ డిమాండ్లపై ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టబోయే ధర్నా కార్యక్రమం వాల్ పోస్టార్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ మాట్లాడుతూ.. చట్ట సభల్లో బీసీల వాటా సాధన కోసం ఆగస్టు 6, 7 తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీ ప్రజా సంఘ నేతలు, సామాజికవేత్తలు, బిసి ప్రజా సంఘం విద్యార్థి నాయకులు, ప్రజా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో బీసీ వాటా సాధన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, సాధించేవరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ లో ఓబీసీ మహిళలకు సబ్ కోట ఇవ్వాలని, విద్యా ఉద్యోగ రంగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ కేబినెట్లో ప్రత్యేక బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ విద్యార్థులకు 100% ఫీజు రియంబర్స్మెంట్ కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ప్రజా సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ గుంటి స్వప్న, రాష్ట్ర నాయకులు వాసం సాంబయ్య, ప్రధాన కార్యదర్శి సురేష్ , రాష్ట్ర నాయకుడు సంజు కుమార్ మహిళా నాయకురాలు రజిత, సాగరిక, శ్రీలత , బీసీ ముఖ్య నాయకులు రవి సాగర్, బెజ్జాలా కోతేశ్వర్,గూడూరు కృష్ణ బొంత రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## లాలాపేటలో ఘనంగా ప్రారంభమైన బొడ్రాయి ఉత్సవాలు





**తెలంగాణ వీణ/లాలాపేట:** తార్నాక డివిజన్ లాలాపేటలో శీతలాదేవి బొడ్రాయి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమైనాయి. మూడు రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో మొదటి రోజు బొడ్రాయి అమ్మవారికి జలాభిషేకంతో ఉత్సవాలను మొదలు పెట్టారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బొడ్రాయికి జలాభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రరావు పాల్గొని నాభిశిలకు జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మరో రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో బైండ్ల వారి ఆధ్వర్యంలో చంద్రపటం, బలిహారం, దిష్టి కంబము, హారతి తదితర కార్యక్రమాలుంటాయన్నారు. ప్రజలంతా పాల్గొనాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ నాయకులు వంజరి ముత్తయ్య, మురళీయాదవ్, అనీల్ గౌడ్, రవి, రమేష్గౌడ్, దాసరి మోహనుమార్, స్థానిక నాయకులు సునీల్ ముదిరాజ్, మల్లికార్జున్ తదితరులున్నారు.

## భారతీయ జనతా పార్టీ తార్నాక డివిజన్ కార్యవర్గ సమావేశం..





**తెలంగాణ వీణ/తార్నాక:** భారతీయ జనతా పార్టీ తార్నాక డివిజన్ కార్యవర్గ సమావేశం గురువారం డివిజన్ అధ్యక్షుడు రామువర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మేకల సారంగపాణి గారు విచ్చేశారు.. బూత్ కోడినేటర్స్ కి మరియు బూత్ అధ్యక్షులకు ఘనంగా సన్మించారు. వెంకటేష్ గౌడ్, పొచయ్య యాదవ్ , సుబ్బారావు, అనిత, ప్రకాష్ గౌడ్, వీరన్న, రామకృష్ణ, భిక్షపతి, తార్నాక డివిజన్ బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మహిళలు, డివిజన్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లు, మోర్చా అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనాల పండక్కు ఎమ్మెల్యే మర్రికి ఆహ్వానం: ఆలయ నిర్వహకులు

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** బోనాల పండుగ కు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆహ్వానిస్తూ మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వినాయక్ నగర్ డివిజన్ సూర్య నగర్ మహంకాళి ఆలయ నిర్వాహకలు, మౌలాలి డివిజన్ పి.బి.నగర్ కాలనీ పోచమ్మ ఆలయ నిర్వాహకులు తదితర ఆలయాల నిర్వాహకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి ఆహ్వానం అందజేశారు.



# రాయల్ సొసైటీ అఫ్ కెమిస్ట్ పెలోగా ఐఐసిటీ సైంటిస్టు శ్రీధర్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** తార్నాకలోని సీఎస్ఐఆర్– ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ (ఐఐసిటి)కి చెందిన కెమికల్ ఇంజనీర్ ఛీఫ్ సైంటిస్టు డాక్టర్ సుందర్ గోపాల్ శ్రీధర్ ప్రతిష్టాత్మకమైన లండన్ రాయల్ సొసైటీ అఫ్ కెమిస్ట్రీ పెలోగా ఎన్నికైనారు. ఈయన గత 38 సంవత్సరాలుగా పరిశోధనా రంగంలో చేస్తున్న కృషికి గాను ఈ గుర్తింపు లభించింది. రసాయన అనుబంధ పరిశ్రమల అభివృద్ధి కోసం అనేక సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేసి అందించారు. ప్రధానంగా 500 లీటర్ల నుంచి 5000 వేల లీటర్ల సామార్థ్యం గల ఎలక్ట్రోడయాలసిస్, నానోపిల్ట్రేషన్ గ్యాస్ పెర్మియేషన్ రివర్స్ అస్మోసిస్ ఆధారంగా అనేక మెమెన్ ప్లాంట్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్రారంభించారు. దీంతో పాటుగా ఫ్లోరోసిస్ బారిన పడిన చాదాపు 5 మిలియన్ జనాభాకు ఆసరమైన మంచి నీటిని భూగర్భ జలాలు, ఉపరితల జలాలను వరద నీటిని శుద్ధి చేయడానికి నానో ఫిల్టేషన్, అల్ట్రా ఫిల్ట్రేషన్ వంటి నీటి శుద్ధీకరణ ప్లాంట్లను రూపొందించారు. కోవిక్ 19ని తగ్గించడానికి తక్కువ ధరలో వాష్ చేయదగిన మాస్కులను రూపొందించారు. ఈయన ద్వారా తయారు చేయబడిన మాస్కు లను పాఠశాల పిల్లలకు, ఫ్రంట్స్ కార్మికులకు ఇలా దాదాపు 6 లక్షల మందికి పైగా అందించారు. దీని ద్వారా ఉపాధి అవకా శాలను సైతం కల్పించగలిగారు. ఈయన పరిశోధనకు చెందిన పలు పత్రాలు ప్రఖ్యాత అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురిం చబడ్డాయి. పలు దేశాలకు చెందిన అవార్డులను. సైంటిస్టు ర్యాంక్లను పొందారు.

## కార్గిల్ విజయ్ దివాస్‌ను ఘనంగా జరుపుకున్న కాకతీయ హైస్కూల్ విద్యార్థులు

• డైరెక్టర్ మహమ్మద్ హాఫీజ్

**తెలంగాణ వీణ/చిట్యాల,జులై 26 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో కార్గిల్ విజయ్ దివాస్ ను ఘనంగా జరుపుకున్నారు. జులై 26వ తేదీని భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం కార్గిల్ విజయ్ దివాసుగా జరుపుతారు. 1999 జూలై 26వ తేదీన పాకిస్తాన్ దేశంతో జరిగిన యుద్ధంలో ఇదే రోజు కార్గిల్ అనే ప్రదేశంలో భారత సైనికులు పాకిస్తాన్ పై విజయం సాధించారు ఆ యుద్ధంలో మన దేశ సైనికులు 527 మంది వీరమరణం పొందారు. ఆ విజయానికి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా దేశము మొత్తం మీద విజయ్ దివాసు ను జరుపుకుంటారు.అలాగే మన పాఠశాలలో కూడా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ హాఫీజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా దేశభక్తి పెంపొందించుకొని దేశాన్ని కాపాడే వీర జవాన్లు గా కూడా ఎదగాలని విద్యార్థులను కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు గుండా రమేష్, కుమారస్వామి, సంపత్, కుమార్, మూగల రేణుక, రమాదేవి, విజేత, భాను,అనూష, అస్పియా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థితో నిత్యం మరుగు దొడ్ల క్లీనింగ్

• టీచర్లపై చర్యలు తీసుకోవాలంటున్నా తల్లిదండ్రులు

**తెలంగాణ వీణ/బయ్యారం, జూలై 26:** మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆవరణలోని మరుగుదొడ్ల క్లీనింగ్ ను దబ్బ రవి అనే విద్యార్థితో చేయిస్తున్నట్లు శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ప్రతి రోజు ఒకే విద్యార్థితో మరుగు దొడ్ల క్లీన్ చేసే పనులు చేయడం తల్లిదండ్రుల దృష్టి కి రావడంతో వారు పాఠశాల ఉపాధ్యాయులపై ఆగ్రాహవేషాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు సరైన భోధన చేయకుండా ఒకే పాఠ్యాంశం వారం పది రోజులు బోధించడం పై ఉపాధ్యాయులను ప్రశ్నించారు.పాఠశాలలో పర్యవేక్షణ కరువైందని ఆవేధన వ్యక్తం చేశారు.బయ్యారం మండలంలో ఎమ్ఇఓ పర్యవేక్షణ కొరవడి ఉపాధ్యాయుల విధులు నామ మాత్రంగా కొనసాగుతున్నట్లు మండలంలో ఆరోపణలు ఉన్నాయి.దీనిపై మండల ఎంఈఓ పూల్ చంద్ వివరణ కోరగా విద్యార్థులతో మరుగుదొడ్ల శుభ్రంపై సమగ్రమైన విచారణ జరిపించి బాధ్యులపై చర్య తీసుకునేందుకు డిఈఓ రామారావు కి పిర్యాదును తెలియజేస్తామని తెలిపారు.

## శ్రీ చైతన్య అకాడమిక్స్‌లో ఘనంగా గ్రీన్ ఇండియా మిషన్ ప్రోగ్రాం...

• వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులతో కలిసి చెట్లు నాటిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**తెలంగాణ వీణ/కరీంనగర్, జూలై26:** స్థానిక విద్యారణ్యపురి శ్రీ చైతన్య పాఠశాలలో అకాడమిక్స్ లో భాగంగా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం గ్రీన్ ఇండియా మిషన్ ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని గ్రీన్ ఇండియా మిషన్ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం పాఠశాల ఆవరణలో చెట్లు నాటారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక భాద్యత అని ప్రతి పాఠశాలలో చెట్ల పెంపకం గురించి పర్యావరణ గురించి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమం చేపట్టిన శ్రీ చైతన్య మేనేజ్మెంట్ ను నరేందర్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ప్రతి నెలా నిర్వహించే పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఏజీఎం ఎం రాజు,ప్రిన్సిపాల్ ఎ. సుమన్, సి బ్యాచ్ ఇంచార్జ్ మహేష్, ప్రైమరీ ఇంచార్జ్ శారద,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ ప్రియదర్శిని ,ఏవో సుధీర్, అనిల్ ,జోనల్ పీఈటీ శ్రీకాంత్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ నగర్లో రోడ్డు మరమ్మత్తులు



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ లిటిల్ పల్స్ స్కూల్ వద్ద గుంతలకు మరమ్మత్తుల పనులు శుక్రవారం చేశారు. గత కొంత కాలంగా రోడ్ గుంతలతో అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఇబ్బంది రావద్దని సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్ మరమ్మత్తులు పనులు చేయించిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ మున్సిపల్ అధికారులు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ DE లౌక్యా garu ,AE సత్య లక్ష్మి గారు, వర్క్ ఇన్స్పెక్టర్ సాగర్,వెంకటేష్, బీజేపీ దిగిన అధ్యక్షులు ప్రకాష్ ఉపాధ్యక్షులు సాయి సురేష్ ,శివ పాల్గొన్నారు.

## నిరుపేదలను ఆదరించి అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

• పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తెలంగాణ వీణ/తొర్రూరు, జులై 26 :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోని పలు మండలాలకు చెందిన ప్రజలు కొందరు అనారోగ్యానికి గురై వివిధ గ్రామాలకు చెందిన 51 మంది బాధితులకు 11 లక్షల 81 వేల 500 రూపాయలు మంజూరు కాగా బాధితులకు వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే ద్వారా ఆమె చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్యశ్రీ పథకం వర్తించని వ్యాధులకు పేదలను ఆదుకునే విధంగా వారి కోసమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయలు మంజూరు చేస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రజా సంక్షేమం కోసం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాకర్షణ పథకాలను రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతుందని అన్నారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నిరుపేదల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే యశస్విరెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి లకు లబ్ధిదారులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు మండల అధ్యక్షులు పట్టణ వార్డు కౌన్సిలర్లు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విభజన చట్టంలోని హామీలను విస్మరించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు..!

• నిర్లక్ష్యంపై నిరసన గళం • హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాజిపేట్‌లో పోరాట దీక్ష



**తెలంగాణవీణ/హనుమకొండ, జూలై 26:** తెలంగాణ పట్ల కాంగ్రెస్, బీజేపీ సవతి తల్లి ప్రేమ అని, పదేండ్ల నుంచి విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణ, ఓరుగల్లుపై నిర్లక్ష్యం కోచ్ ఫ్యాక్టరీ సాధించేంత వరకు పోరాటం ఆపబోమని, బడ్జెట్ లోనూ తెలంగాణ కు వరంగల్ కు ఎలాంటి నిధులు కేటాయించకపోవడం సిగ్గు చేటని మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం కాజీపేటలో కేంద్రం విభజన హామీలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం తీరు, రాష్ట్ర బడ్జెట్ లో వరంగల్ నగరానికి నిధులు కేటాయించకపోవడం నిరసిస్తూ.. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విభజన హామీలను విస్మరించిన కేంద్రం తీరు ప్రజా వ్యతిరేకం కాంగ్రెస్ , బీజేపీ మాటలు కోటలు దాటుతున్నాయి.. నిధుల కేటాయింపులు గుండు సున్నాలే ఉంటున్నాయి. పార్లమెంట్‌లో విభజన హామీల అమలు అయ్యే వరకు పోరాడుతాం. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల తరపున కొట్లాడాలి కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఉద్యమంలో వామపక్షాలు, ప్రజాస్వామ్య వాదులు కలిసి రావాలి. బీఆర్ఎస్ ఎంపీలు నాడు కేంద్రంపై ఒత్తిడి చేశారు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్న సమయంలో రైల్వే మంత్రులు ఉన్న సమయాల్లో వారి రాష్ట్రాలకే కోచ్ ఫ్యాక్టరీలు తరలించారు పంజాబ్, మహారాష్ట్రకు తెలంగాణకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని తరలించారు. కేంద్ర బడ్జెట్‌లోనూ తెలంగాణకు అరకొర నిధులే కేటాయించారు. ఆంధ్ర, బీహార్ రాష్ట్రాలకు వేల కోట్ల నిధులు ఇచ్చారు. మోసపోయిన తెలంగాణ నేడు గోసపడుతోందని, అందుకే కేసీఆర్ ఇంటి పనికైనా, మట్టిపనికైనా మనోడు ఉండాలని అంటూ ఉంటారని, నేడు బీఆర్ఎస్ లేకపోవడంతో తెలంగాణకు నిధుల కేటాయింపులో నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో 13 హామీలు ఉన్నాయి. ప్రస్తుతం కేవలం నాలుగు హామీలనే అమలు చేస్తున్నది. అన్నింటినీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఏడు నెలలు గడిచినా అతీగతీ లేదని, డిసెంబర్ 9నే ఇస్తామన్న 4వేల పెన్షన్ ఇంతవరకు ప్రారంభించలేదని, మహాలక్ష్మి'లో మహిళలకు రూ.2500 సాయం ఊసేలేదని, ఇప్పటి వరకు రైతు బంధు నిధులు రైతులు ఖాతాల్లో పడలేదు. వరికి బోనస్ అని కాంగ్రెస్ మాటలు బోగస్ మాటలే 250 గజాల స్థలం, రూ. 5లక్షల ఆర్థిక సాయం కోసం ఉద్యమ కారులు ఎదురు చూస్తున్నారని, విద్యార్థులకు ఇస్తామన్న విద్యా భరోసా ఏదీ ఆటో కార్మికులకు మొండిచెయ్యి.. ఏదీ నిరుద్యోగ భృతి? అని దుయ్యబట్టారు.**బంధు'లు బంద్..! ...** కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన కేసీఆర్ కిట్, దళితబంధు, బీసీబంధు, మైనారిటీబంధు, గొర్రెల పంపిణీ పథకం బంద్ చేసింది, పట్టణ, పల్లె 'ప్రగతి' ద్వారా దేశంలోనే అత్యధిక అవార్డులు పొందిన కార్యక్రమానికి కాంగ్రెస్ మంగళం పాడిందని,బతుకమ్మ చీరలు బందైంది, న్యూట్రికన్ కిట్ బందైంది, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ కానుకలు బందైనాయి అని మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, బిఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా నేతలు తదితరులు పాల్గొన్నారు.

శనివారం 27 జూలై 2024

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..



# హైదరాబాద్

## తెలంగాణ బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

**- బడ్జెట్ కేటాయింపుల్లో కేవలం 7 శాతం నిధులు(21,392 కోట్లు )కేటాయించడం ఈ ప్రభుత్వం విద్యారంగం పై ఉన్న శ్రద్ధ ఏ విధంగా ఉందో తెలుస్తుంది: అలివేలి రాజు ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్**



**తెలంగాణ వీణ/ఓయూ:** ఇటివల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ 2024 -2025 లో విద్యారంగానికి కేవలం 7.5 శాతం నిధులు కేటాయించడం చాలా బాధాకరం .విద్యారంగం బలోపేతం చేయడానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలి . ఈ అరకొర బడ్జెట్తో విద్యారంగం నిర్వీర్యం అవుతుంది. గత ప్రభుత్వం బీఆర్ఎస్ హయంలో కూడా విద్యారంగ పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. కనీసం ఈ ప్రభుత్వం లోనైనా విద్యారంగం బలోపేతం అయితుందని అనుకుంటే పూర్తిగా అంధకారంలోకి నెట్టేసే విధంగా చాలీచాలని నిధులు కేటాయించడం ఈ ప్రభుత్వ ఒంటెద్దు పోకూడదు నిలువెత్తు నిదర్శనం. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించుకుని విద్యా రంగానికి సరిపడా నిధులు కేటాయించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది లేని యెడల విద్యార్థి పరిషత్ ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉంది.



## సిసి రోడ్లు పనులు పరిశీలన: కార్పొరేటర్ శ్రావణ్ కుమార్

**తెలంగాణ వీణ,మల్కాజ్గిరి:** జరుగుతున్న సిసి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. శుక్రవారంఓల్డ్ నేరెడ్మేట్ లో విద్యానగర్ లో 10 లక్షల వ్యయం తో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ శ్రావణ్ అధికారులతో కలిసి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రావణి మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించాలని అధికారులకు, గూట్టేదారునికి సూచించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు సంతోష్, నందు యాదవ్, మురళి గౌడ్, వెంకటేష్, ఏ. ఈ దీపక్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రహిత డివిజన్‌గా తీర్చేదిద్దడమే లక్ష్యం: కార్పొరేటర్

**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ శుక్రవారం జిహెచ్ఎంసి అధికారులు సిబ్బందితో కలిసి డివిజన్లోని ఆయా ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక చొరవ తీసుకొని శానిటేషన్ డిఈ చెందన తో కలిసి చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో నిర్మానుష్య ప్రాంతాల్లో చెత్త, గార్బేజ్ వేసే ప్రాంతాలను గుర్తించి అటువంటి ప్రాంతాలలో , చెత్త వేయకుండా ఉండడానికి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో మరియు జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం అధికారులను సమన్వయ పరుస్తూ, అటువంటి ప్రాంతాలలో కాలనీ సంక్షేమ సంఘాల సమన్వయంతో సీసీ కెమెరాస్ ఏర్పాటు చేసి చెత్త వెయ్యకుండా నిర్మూలించడం జరుగుతుందన్నారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ధర్మపురి కాలనీ అధ్యక్షులు మధుకర్ రెడ్డిని ప్రత్యేకంగా వారి



కాలనీలోని నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాలలో గార్బేజ్ వేస్తున్న ప్రదేశాలలో సీసీ కెమెరా లు సంక్షేమ సంఘం ద్వారా ఏర్పాటు చేసినందుకు సహకరించిన రిటైర్డ్ సీసీఎంబి డైరెక్టర్ సిహెచ్ మోహన్ రావు, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ రవి దేశ్ ముఖ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ధర్మపురి కాలనీలోని ఓపెన్ ప్లేస్ లో పడే గార్బేజ్ పాయింట్ల వద్ద కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, మాణిక్ ప్రభు, వేణుగోపాల్ , శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, రమణమూర్తి, రత్న వేలు, ప్రకాష్ , శ్రీనివాస్ గుప్తా,శానిటేషన్ సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## తార్నాకలో శతరుద్ర చండీ యాగము





**తెలంగాణ వీణ/తార్నాక:** ప్రముఖ పురోహితులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో తార్నాకలోని నాగార్జున నగర్ కమ్యునిటీహాల్ ఆవరణలో మూడు రోజుల పాటు శతరుద్ర సహిత శత చండీ యాగము నిర్వహిస్తున్నారు. మొదటి రోజు శుక్రవారం యాగము ప్రారంభోత్సవ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్రెడ్డి దంపతులు హాజరైనారు. ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ లోక కళ్యార్థం తలపెట్టిన ఈ యాగము దిగ్విజయంగా పూర్తి చేయాలనీ ఆకాంక్షించారు. ఈ యాగం ద్వారా ప్రజలందరికి సుఖ సంతోషాలు కలుగాలనీ ఆకాంక్షించారు. అనంతరం వేధపండితులు డిప్యూటీ మేయర్కు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో తార్నాక నాగార్జుననగర్ కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## కేంద్రం నిర్లక్ష్యం వల్లే వర్గీకరణ జాప్యం

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ..**

**తెలంగాణ వీణ/తార్నాక:** ఎస్సీ వర్గీకరణ కాకుండా ఉండటానికి 2004 నుండి ఇప్పటి వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజెపి ల చిత్తశుద్ధి లోపమే కారణమని.. కేంద్రం వైఖరి వల్లనే మాదిగలు ప్రతి సంవత్సరం విద్యా, ఉద్యోగాలు నష్ట పోతున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆరోపించారు. శుక్రవారం హబ్సిగూడ సుప్రభాత్ హోటల్ లో జరిగిన రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పార్టీలు మాటలు చెబుతూ మాదిగలను మభ్యపెడుతున్నారు. ఇగో..అగో అని వర్గీకరణ ఆశ జూపి ఓట్లు వేయించుకున్న తరువాత మొఖం చాటేస్తున్నారు. BJPకి మాదిగల ఓట్ల మీద ఉన్న శ్రద్ధ మాదిగల డిమాండు అయిన ఎస్సీ వర్గీకరణ మీద లేదు.ప్రస్తుత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనె ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో అఖిలపక్ష బృందాన్ని డిల్లీకి తీసుకెల్లాలని కోరుతున్నాము.



### వర్గీకరణ అంశాన్ని కేంద్రం దృష్టికి తేవడానికి డిల్లీలో దీక్ష

ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పార్టీలు, ప్రభుత్వం దృష్టికి తేవడానికి మొన్న జులై ఏడవ తేదిన రాష్ట్రంలో దీక్ష చేసినట్లు గానే.. కేంద్రం దృష్టి కి ఈ అంశాన్ని మరొక్కసారి తేవడంతోపాటు దేశ రాజదానిలో మాదిగల ఆవేదనను వినిపించడానికి ఆగస్ట్ ఆరవ తేదిన డిల్లీలో దిక్ష చేపట్టనున్నాం ఈ దీక్షకు సంఘీబావం తెలుపవల్సిందిగా మేధావులు, పార్టిలు ప్రజా సంగాల నాయకులు మరియు వర్గీకరణ కొసం పని చేస్తున్న అన్ని సంఘాలను




కోరుతున్నాము అన్నారు.యువసేన రాష్ట్ర అధ్యక్షులు పొట్ట పెంచర రమేష్,కోర్ కమిటీ సభ్యులు చిలకమర్రి గణేష్ ,బంగారు శ్రీనివాస్, ఎదునూరి యాకన్న, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి, లక్ష్మి, ఎమ్మెస్ఆఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకటేష్, పేర్ల మధు ,సంజీవ, అంజి, శాంతి, కుమార్, రాజేష్ ఖన్నా , సారంగపాణి, వరిగడ్డి చందు , నరేందర్, ఎల్లేష్, పల్లెర్ల నరేష్, రాహుల్, విద్యార్థి నాయకులు ధర్మారపు శ్రీకాంత్, చింతం తిరుపతి, జీవన్, కార్తీక్, తదితరు పాల్గొన్నారు,

## పారా మెడికల్ కోర్సులకు ఉజ్వలమైన భవిష్యత్: డాక్టర్ ఉమా కొంపల్లి

**తెలంగాణ వీణ/తార్నాక:** ఐఎస్ఓ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో శుక్రవారం తార్నాకలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఇదే కళాశాలలో ఎంపిహెచ్ఐడబ్ల్యూ, ఎమ్ఎల్ చదువుతున్న విద్యార్థులు ఈ వైద్య శిభిరం ద్వారా స్థానికులకు బీపీ, షుగర్, బ్లడ్ గ్రూపింగ్, డయాబెటిక్ చెకప్, డైట్ బ్యాలెన్స్ కౌన్సిలింగ్ వంటి సేవలను ఉచితంగా అందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా మాట్లాడుతూ పారామెడికల్ నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ చదువుతున్న విద్యార్థులకు గాంధీ హాస్పిటల్లో ఇంటర్నషిప్పు ఇప్పిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఎ పారా మెడికల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ హాస్పిటల్స్లో ఉద్యోగ అవకాశాలతో పాటు కార్పొరేట్ హాస్పిటల్స్లో పుష్కలమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ మనోహర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభా, అధ్యాపకులు శివకుమార్. షాలిని తదితరులున్నారు.






## యువత చూపు కాంగ్రెస్ వైపు: ఎమ్మెల్యే అరేకెపూడి గాంధీ

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎనక్లేవ్ కాలనీ కి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాషా ఎమ్మెల్యే గాంధీ నివాస కార్యాలయంలో , కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ, యువత చూపు కాంగ్రెస్ వైపు అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలన చూసి ఆకర్షితులై, చాలా మంది బీఆర్ఎస్ పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిపిస్తామని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయలని, ఒక వారధిగా పని చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం అని, కాంగ్రెస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ కి శ్రీరామ రక్ష అని, యువత అంతా కాంగ్రెస్ వైపే ఉంది అని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటూ కంటికి రెప్పలా చూసుకుంటామని తెలియచేసారు. ప్రతి ఒక్కరు



కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు, అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధి కి మీరు ,నేను అందరం కలిసి సమిష్టి కృషి చేయాలని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయని, మియాపూర్ డివిజన్ లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మోహన్ ముదిరాజు, గంగాధర్,డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మహేందర్, గిరి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాహు మహారాజ్ రిజర్వేషన్స్ డే

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :**బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు కటికాల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో రిజర్వేషన్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ,భారతదేశ చరిత్రలో బహుజనులను విముక్తి చేయడానికి సైద్ధాంతికంగా పాలనపరంగా మహాత్మ జ్యోతిబాఫూలే, ఛత్రపతి శివాజీల వారసుడిగా కృషి చేసిన మహానీయుడు రాజర్షి ఛత్రపతి సాహుమహారాజ్. 1874లో జన్మించిన యశ్వంతరావు ఘాట్గేనే ఆ తర్వాత కాలంలో సాహు మహారాజ్‌గా ప్రసిద్ధి చెందాడు. ఘాట్గేలు మహారాష్ట్రలో వెనుకబడిన తరగతుల (ఓబీసీ)కి చెంది, వ్యవసాయం చేసుకొని జీవించే కున్బీ కాపు కులం. ఛత్రపతి శివాజీ స్థాపించిన మరాఠ సామ్రాజ్యంలోని కొల్హాపూర్ రాజ్యంలో వారసులు లేకుంటే నాల్గవ శివాజీ భార్య రాణి ఆనందబాయి తన బంధువుల అబ్బాయిని దత్తపుత్రుడిగా స్వీకరించి యశ్వంత్‌రావు ఘాట్గేకి ముద్దుగా 'సాహు' అని పేరు పెట్టుకుంది. మూడేండ్లకే తల్లిని కోల్పోయిన సాహు 1886 మార్చి 20న తండ్రి మరణంతో 11 ఏండ్లకే తల్లిదండ్రులిద్దరూ లేని వాడైనాడు. దీంతో సాహు చిన్నతనమంతా ఆంగ్లేయ అధ్యాపకుల పర్యవేక్షణలో జరిగింది. అందుకే ఆయన ఆధునిక భావాలు పుణికి పుచ్చుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వెనుకబడిన కులాలకు 50% రిజర్వేషన్లు కల్పించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పించడానికి 40 సంవత్సరాల క్రితమే ఈ దేశంలో పేదలకు రిజర్వేషన్లు అమలు చేసిన మహనీయులు సాహు మహారాజ్ సమాన అవకాశాలు కల్పించారు.ఎవరి జనాభా ఎంతో వాటా అంతా అనే సామాజిక న్యాయ సూత్రాన్ని పాటిస్తూ దేశానికి ఆదర్శపంగా నిలిచారు అని సందర్భంగా ఆయన తెలియజే.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శులు లింగంపల్లి



యాదగిరి, జక్కుల వెంకన్న, దేగల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కొండ నోళ్ల నరేష్, జిల్లా ఈసీ మెంబర్ ఖాతా మహేష్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు రమేష్, గజ్వేల్ అసెంబ్లీ అధ్యక్షుడు కానుగుల రమణాకర్, నవీన్, కనకప్రసాద్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు






**తెలంగాణ వీణ/సిద్దిపేట్ జిల్లా:**సిద్దిపేట జిల్లా చేర్యాల మండల్ చుంచనకోట గ్రామం వీరన్నపేట టు హైదరాబాద్ కు వెళ్లే బస్సు రోడ్డు బాగాలేక గత రెండు రోజుల నుంచి రావడం లేదు కావున ఉదయం 5 గంటలకు హైదరాబాద్కు వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున వెంటనే చుంచనకోట నుంచి వీరన్నపేట వరకు చిన్న చిన్న వర్షాలకుగుంతలుకాబట్టి గతగుంతల్లో సంవత్సరం కూడా ఇలాంటి పరిస్థితి ఎదుర్కొన్నాము చుంచునుకోట గ్రామపంచాయతీ కూడా మట్టి వేసివేయించడం జరిగిందో మళ్లీ అదే పరిస్థితి రాకుండా ఈ రెండు గ్రామాల మధ్యలో ఉన్న రోడ్డునునాణ్యత మైన రోడ్డుమట్టితో కాకుండా డాంబర్‌తో వేసిన బస్సును పునరుదించవలసిందిగా కోరుకుంటున్నాను, దీనిపై వెంటనే రెండు గ్రామపంచాయతీ పంచాయతీ మండల స్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు స్పందించవలసిందిగా కోరుకుంటున్నాను సమస్య పరిష్కారించాలని చుంచనకోట గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# రైతుమాఫీలో కొత్త రైతు భరోసా ఎగవేత

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :**మండల కార్యవర్గ సమావేశం సిద్దిపేట రూరల్ మండలం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మన మండల కేంద్రంలో మండల స్థాయి కార్యవర్గ సమావేశం సిద్దిపేట మండలం అధ్యక్షులు అన్నసరం సురేష్ గౌడ్ ఆద్వర్యం లో ఏర్పాటు చేయడం జరుగింది. ఈ కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ చింతా సంతోష్ కుమార్ విచ్చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ప్రతీ గ్రామాల్లో మన బీజేపి కార్యకర్తలు వార్డ్ మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ.గెలుచుకునేల ప్రతీ కార్యకర్త పనిచేయాలని మన పిలుపునిచ్చారు. ఇందులో ముఖ్యంగా రైతుమాఫీ లో కొత్త రైతు భరోసా ఎగవేత పంచయితీలపై అంతులేని నిర్లక్ష్యం విద్యార్థి నిరుద్యోగ సమస్య.ఈ పైనా తెలిపిన సమస్యల పరిష్కారం కొరకు రాజకీయ తీర్మానాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకర్యదర్శి ముత్తినేని రాజు, మెడికల్ సెల్ జిల్లా కన్వీనేర్ మల్లమ్మగారి శ్రీనివాస్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శులు నవీన్, త్రిలోచన్ రెడ్డి,కార్యదర్శులు , నరేష్, బాలకిషన్, సాగర్, యువ మోర్చ



అసెంబ్లీ కన్వీనర్ తాడేపు శ్రీనివాస్, మండల యువ మోర్చ అధ్యక్షులు రాకేష్ మరియు బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ,కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

# నేటి బడ్జెట్ తెలంగాణ ఆత్మగౌరవన్ని చాటింది

**- యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు డి బాలకృష్ణ**



**తెలంగాణ వీణ/సిద్దిపేట్ జిల్లా:**సిద్దిపేట జిల్లా జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు భాగంగా వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీటవేయడం రైతుల్లో ఆనందోత్సవం నింపింది ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని సమన్వయ న్యాయంతో బడ్జెట్ ను ప్రవేశపెట్టడం చాలా సంతోషం అని ప్రజలు నేటి ప్రజాపాలన విధానాన్ని కోరుకుంటున్నారు కానీ గత ప్రభుత్వం వాళ్లు మాట్లాడే మాటలు వింటే ఊసరవెల్లి సైతం భయపడుతుంది అభివృద్ధికి సహకరించాల్సింది పోయి ఇష్ట అనుసారంగా మాట్లాడడం సిగ్గుచేటని ఇకనైనా మీ వంకర బుద్ధిని మానుకొని ప్రజలకు సేవ చేసిన పాపాలను పారుదోలుకోవాలని హెచ్చరించారు.

# జవానుల పోరాటం చిరస్మరణీయం: ఎబివిపి

**- కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించిన ఏబీవీపీ**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దివస్ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మా విషయం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్సిసి కోఆర్డినేటర్ మహేందర్ సార్ అలాగే ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వివేక్ వర్ధన్ పుష్పార్చన చేసిన అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ" భారత్ నుంచి కశ్మీర్ను వేరు చేయాలని పాకిస్థాన్ కన్న కలలను.. కలలుగానే మిగిల్చిన యుద్ధం అది. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లోనూ శత్రుసైన్యాన్ని తరిమికొట్టిన భారత సైన్యం వీర పరాక్రమానికి ప్రతీకగా నిలిచిన పోరాటమది.




మన సైన్యం ధాటికి భారత భూభాగాలను ఆక్రమించాలని చూసిన పాకిస్థాన్ దళాలు తోకముడిచి.. చివరికి సొంత దేశానికే పుట్టెడు అవమానాన్ని మిగిల్చాయి. 1999లో పాకిస్థాన్తో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత్ విజేతగా నిలిచి శుక్రవారం నాటికి పాతికేళ్లు పూర్తవుతున్న సందర్భంగా.. వీర సైనికులకు నివాళులు, కార్గిల్ విజయ దివాస్ శుభాకాంక్షలు.అదే విధంగా భారతదేశం యువత అందరూ కూడా ఈ యొక్క దేశ అభివృద్ధి కోసం ఆలోచించాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్ , నగర కార్యదర్శి పరుశు రాం , ఉపాధ్యక్షుడు ఫణిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మన ఈ స్వేచ్ఛకు కారణమే జవానులు

**- బాలకిషన్,ప్రధానోపాధ్యాయులు (ఎంపియుపిఎస్)- అంగడి కిష్టాపూర్**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అంగడి కిష్టాపూర్ లో వీర జవాన్ లకు వందనం చేస్తూ విద్యార్థులు ఉపాధ్యాయులు క్యాండిల్లతో నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జూలై 26 న జరుపుకునే కార్గిల్ విజయ్ దివస్ భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన మరపురాని రోజు ఇది 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారత సాయుధ దళాల విజయాన్ని గుర్తు చేస్తుంది. అంతే కాకుండా ఈ రోజూ దేశ సార్వభౌమత్వంను కాపాడేందుకు ధైర్యంగా పోరాడిన వీర సైనికులకు అంకితం చేయబడిందని అన్నారు. అనంతరం విద్యార్థులు దేశాన్ని కంటికి రెప్పలా కాపాడి వీర మరణం పొందిన జవానులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిక చిన్ని కృష్ణ తదితులున్నారు.



# మల్కాజ్గిరి మున్సిపల్ పరిధిలోని వెంటనే ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- బీసీ కులాల ఐక్య వేదిక అధ్యక్షులు కామల్ల ఐలన్న డిమాండ్**

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** బీసీ కులాల ఐక్య వేదిక మల్కాజ్గిరి నియోజకవర్గం అధ్యక్షులు కామల్ల ఐలన్న కమిటీ ఆధ్వర్యంలో, తక్షణమే స్థానిక మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు బీసీ కుల వర్గాలు, స్థానికులు కలిసి పార్టీలకు అతీతంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.ఈధర్నాకు బీసీ కులాల ఐక్య వేదిక ఉపాధ్యక్షులు బత్తిని నర్సింహా గౌడ్ అధ్యక్షత వహించారు,ఈ ధర్నాలో ముఖ్య అతిధిగా హాజరైన కామల్ల ఐలన్న ప్రసంగిస్తు, వర్షాకాల సీజన్ లో వర్షాల కారణంగా ప్రజలు దోమ కాటుకు బలై తీవ్రమైన చలి జ్వరాలకు లోనై మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, ఇతర వ్యాధులకు సతమత మవుతు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు,వెంటనే మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని, దోమ నివారణకు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని,గల్లీ గల్లికి వారానికి 3 సార్లు ఫాగింగ్ చేయించడం వల్ల దోమల నివారణ జరుగుతుందని ,మల్కాజ్గిరి మున్సిపల్ పరిధిలోపగలు, రాత్రి అని తేడా లేకుండా వీధి కుక్కల బెడదా తీవ్రంగా ఉందని రాత్రి వేల వృద్దులు, మహిళలు, పిల్లలు కుక్కల భయానికి రాత్రి వేళలల్ల తిరగ లేక పోతున్నారని నివారణ చర్యలు చేపట్టాలని కోరారు,వర్షా కాలంలో వర్షాల వల్ల రోడ్లు గుంతల మయం అయ్యి పాదాచారులకు, వాహన దారులకు అనారోగ్యంతో పాటుమ్యాన్ హెూల్ కవర్ లను సరి చేసి గుంతలు పూడ్చి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు,బస్తి దవాఖానలు ఉన్న చోట ఉద్యోగులు సకాలంలో చేరుకొని రోగులకు మందులు, సరియైన చికిత్స అందించాలని కోరారు ప్రజలకు తెలిసే విదంగా , హాస్పిటల్ రూట్ అడ్రస్ బోర్డులు ఏర్పాటు చేయాలనీ కోరారు,ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతు మల్కాజ్గిరి మున్సిపల్






డిప్యూటీ కమిషనర్ జి.రాజుకి వినతి పత్రం అందజేశారు వినతి పత్రం లోని సమస్యల పరిస్కారం కోసం కృషి చేస్తామని హామీ డిప్యూటీ కమిషనర్ రాజు హామీ ఇచ్చారు,ఈ కార్యక్రములో పాల్గొన్న బీసీ కులాల నాయకులు ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, పద్మశాలి నేత పిట్టల శ్రీనివాస్, గద్వాల వంశీ ముదిరాజ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు జినుకుంట్ల రమేష్ గౌడ్, బత్తిని నర్సింహా గౌడ్, కార్యదర్సులు కాసర్ల నాగరాజు, చేగూరి రామ్ మోహన్ కురుమ, ఉడుత నవీన్ నేత, చెరుకు సాంబరాజు ముదిరాజ్, పిట్టల భాస్కర్ నేత, సి.ఎచ్ సుధాకర్, శ్రీమతి కె.జయలక్ష్మి, బండ లక్ష్మి నారాయణ, జే.పర్వతాలు, బొల్లు సంపత్ ముదిరాజ్, దశరథ్ నేత, కటికల బిక్షపతి ముదిరాజ్, సాయి కుమార్, మేడ్చల్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు వినయ్,వినయ్ ఆర్.సత్యనారాయణ రజక, జి.పాండు రజక, కె. శంకర్, దాస్, టి.రాములు జైరామ్, మల్లేష్, నాగరాజు గౌడ్ సత్యనారాయణ గౌడ్, బండి రమేష్ ముదిరాజ్, ఎం.బిక్షపతి యాదవ్, టి.లక్ష్మణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,

# గంభీర్ పనితీరు అద్భుతం: శుభ్‌మన్ గిల్



టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ పనితీరు అద్భుతమని వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రశంసించాడు. శ్రీలంకతో టీ20 సిరీస్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన శుభ్‌మన్ గిల్..ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆటగాళ్ల విషయంలో హెడ్ కోచ్‌గా గంభీర్‌కు స్పష్టమైన ప్రణాళికలు ఉన్నాయని శుభ్‌మన్ గిల్ తెలిపాడు.'మేం వరల్డ్ ఛాంపియన్స్. మా ఆటతీరు కూడా ఆ స్థాయిలోనే ఉండాలి. కొత్త కోచింగ్ సిబ్బంది నేతృత్వంలో మరిన్ని విజయాలు సాధించాలనే లక్ష్యంతో ఉన్నాం. గౌతమ్ గంభీర్‌తో కలిసి పనిచేయడం ఇదే తొలిసారి. అయితే.. రెండు ప్రాక్టిస్ సెషన్లలో అతని ఉద్దేశాలు, ఆటగాళ్లతో కమ్యూనికేషన్‌లో స్పష్టంగా ఉంది.ఏ సమయంలో ఏ ఆటగాడిని ఆడించాలనే విషయంపై క్లారిటీ ఉంది. జట్టు విజయం కోసం ఏం చేయాలనేదానిపై కూడా అతనికి స్పష్టమైన ప్రణాళికలు ఉన్నాయి. జట్టు విషయంలో గంభీర్, సూర్యకుమార్ యాదవ్ ఆలోచనా విధానం ఒకటే.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.మరోవైపు మూడు ఫార్మాట్లలో అత్యుత్తమ బ్యాటర్‌గా ఎదగడమే తన లక్ష్యమని గిల్ చెప్పుకొచ్చాడు. 'టీ20 ప్రపంచకప్ ముందు నేను ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాను. భవిష్యత్తులో మేం 30-40 టీ20లు ఆడాల్సి ఉంది. నా ప్రదర్శనను మెరుగుపరుచుకుంటాను. అయితే ఆస్ట్రేలియాతో జరిగే ఐదు టెస్ట్‌ల సిరీస్‌పైనే నా ఫోకస్ ఉంది.జట్టు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు నా పై ఎలాంటి ఒత్తిడిని తీసుకురావు. బ్యాటింగ్‌కు దిగినప్పుడు బాగా ఆడాలి. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాలి. వైస్ కెప్టెన్‌గా మైదానంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. తేడా.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.శ్రీలంకతో మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా శనివారం పల్లెకెలె వేదికగా తొలి టీ20 జరగనుంది.టీ20 సిరీస్ ఆగస్ట్ 2 నుంచి మూడు వన్డేల సిరీస్ ప్రారంభంకానుంది.

# కొత్త హెడ్‌కోచ్‌గా ఆర్సీబీ మాజీ బ్యాటర్..! పంజాబ్ తలరాత మారేనా?



**ఇంటర్నెట్ డెస్క్:** ఇప్పటివరకూ ఐపీఎల్‌లో టైటిల్ గెలవని జట్లలో పంజాబ్ కింగ్స్ ఒకటి. ఈ జట్టుకు పలువురు కెప్టెన్లు మారినా.. తలరాత మాత్రం మారడం లేదు.దీంతో కొత్త కోచ్‌గా మాజీ ఆర్సీబీ బ్యాటర్‌ను తీసుకోవాలని ఆ జట్టు యోచిస్తోందట. మాజీ టీమ్‌ఇండియా ఆటగాడు వసీం జాఫర్ ఆ జట్టు హెడ్ కోచ్‌గా నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జట్టుతో ట్రెవర్ బేలిస్ రెండేళ్ల కాంట్రాక్ట్ ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ కోసం ఆ జట్టు వేట మొదలుపెట్టింది.ఇక జాఫర్ హెడ్‌కోచ్‌గా నియమితులైతే.. ఆ టీమ్‌తో కలిసి పనిచేయడం అతడికిది మూడోసారి అవుతుంది. గతంలో 2019-21 మధ్య బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరించాడు. ఇక ఐపీఎల్‌లో గత కొన్ని సీజన్లుగా పంజాబ్ కింగ్స్ ప్రదర్శన పేలవంగా ఉంటోంది. 2014 తర్వాత ఒక్కసారి కూడా ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరలేదు. గత సీజన్‌లో 9వ స్థానంతో సరిపెట్టుకుంది. అయితే.. ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతాను ఓడించి 262 పరుగుల అత్యధిక స్కోరును ఛేదించిన జట్టుగా మాత్రం రికార్డు సృష్టించింది.ఇక కేకేఆర్ రెండు ట్రోఫీలు నెగ్గడం వెనక బేలిస్ వ్యూహాలు కూడా ఉన్నాయి. అయితే.. అతడి మార్గదర్శకత్వంలో పంజాబ్ ఆశించిన మేర ఫలితాలు సాధించలేక పోయింది. జాఫర్ కొత్త కోచ్‌గా నియమితులైతే.. జట్టులో మార్పులు తీసుకువస్తాడని యాజమాన్యం భావిస్తోంది. మరోవైపు ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు బీసీసీఐ పది జట్ల ప్రతినిధులతో 31న భేటీ కానుంది. ఎంత మంది ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటారు, ఎంత మందిని వదిలేస్తారు తదితర విషయాలపై చర్చించనుంది.

# 'ఇంజిన్ మారిందంతే'.. కెప్టెన్‌గా తొలి ప్రెస్‌మీట్‌లో సూర్య




భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుయార్ యాదవ్ తొలిసారి ప్రెస్ మీట్‌లో మాట్లాడాడు. శ్రీలంకతో పొట్టి సిరీస్‌కు ముందు సూర్య మీడియాతో పలు ఆసక్తికర విసయాలు వెల్లడించాడు.కెప్టెన్సీ మార్పు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కేవలం ఇంజిన్ మారిందని, టీమిండియా రైలు మాత్రం దూసుకెళ్తూనే ఉంటుందని సూర్య తెలిపాడు.'నేను రోహిత్ శర్మ నుంచి చాలా నేర్చుకున్నా. అతడు గొప్ప నాయకుడు. ఇక కెప్టెన్సీ మార్పు అంటారా? కేవలం ఇంజిన్ మారిందంతే. భారత రైలు ఎక్కడా ఆగకుండా దూసుకెళ్తుంది అని సూర్య అన్నాడు. అంతేకాదు హెడ్‌కోచ్ గౌతం గంభీర్ గురించి కూడా సూర్య ఫన్నీ సంగతులు చెప్పాడు.నాకు, గంభీర్‌కు మధ్య ఉన్న అనుబంధం చాలా స్పెషల్. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఆడినప్పుడు సూర్య శక్తి సామర్థ్యాలను చక్కగా వాడుకోలేకపోయినందుకు బాధ పడుతున్నట్టు గౌతీ ఓసారి చెప్పాడు. అయితే.. ఇప్పుడు ఆయనకు టైమ్ వచ్చింది. నా సామర్థ్యాన్ని ఎన్ని రకాలుగా ఉపయోగించుకుంటాడో గంభీర్ ఇష్టం అని నవ్వుతూ అన్నాడు.టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో అద్భుత క్యాచ్ పట్టిన సూర్య.. హార్దిక్ పాండ్యా స్థానంలో పొట్టి ఫార్మాట్ పగ్గాలు అందుకున్నాడు. కెప్టెన్‌గా సూర్యకు, హెడ్‌కోచ్‌గా గౌతం గంభీర్‌కు ఇదే తొలి సిరీస్. దాంతో ఇద్దరూ ట్రోఫీతో లంక నుంచి భారత్‌కు రావాలని ఆశిస్తున్నారు. **పల్లెకెలె స్టేడియంలో..**శ్రీలంక పర్యటనలో భారత జట్టు మూడు టీ20ల, మూడు వన్డేలు ఆడనుంది. పల్లెకెలె స్టేడియంలో జూలై 27న ఇరుజట్ల మధ్య తొలి టీ20 జరుగనుంది. ఆగస్టు 2వ తేదీన వన్డే సిరీస్ ఆరంభం కానుంది. ఆలోపు విరాట్ కోహ్లీ, కెప్టెన్ రోహిత్ శర్మలు జట్టుతో కలువనున్నారు.

# ఆ టీమిండియా పేసర్‌కు ముక్క లేనిదే ముద్ద దిగదు: ఉమేశ్ యాదవ్

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీకి ముక్క లేనిదే ముద్ద దిగదని సహచర బౌలర్ ఉమేశ్ యాదవ్ అన్నాడు. మహమ్మద్ షమీ ఏదైనా భరిస్తాడని, కానీ మటన్ లేకుండా ఉండలేడని తెలిపాడు.వన్డే ప్రపంచకప్ 2023లో సంచలన ప్రదర్శన కనబర్చిన మహమ్మద్ షమీ.. గాయంతో జట్టుకు దూరమైన విషయం తెలిసిందే.వన్డే ప్రపంచకప్ 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చివరి సారిగా ఆడిన షమీ.. రీఎంట్రీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. గాయంతోనే వన్డే ప్రపంచకప్‌లో కొనసాగిన షమీ.. అనంతరం పలు సర్జరీలు చేసుకున్నాడు. దాంతో ఐపీఎల్ 2024 సీజన్‌తో పాటు టీ20 ప్రపంచకప్ 2024కు దూరమయ్యాడు.ఇటీవలే బౌలింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టిన షమీ.. బంగ్లాదేశ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఓ యూట్యూబ్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉమేశ్ యాదవ్.. షమీ డైట్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'మహమ్మద్ షమీ దేన్నైనా భరిస్తాడు. కానీ నాన్‌వెజ్ లేకుండా ఉండలేడు. మటన్ తినకుండా ఒక్క రోజు ఉండగలడేమో. కానీ రెండో రోజు అతనిలో ఆందోళన కనిపిస్తోంది. మూడో రోజుకు బౌలింగ్‌పై నియంత్రణ కూడా కోల్పోతాడు. మహమ్మద్ షమీ.. వన్డే ప్రపంచకప్‌లో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో 24 వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించాడు. మెగా టోర్నీ చరిత్రలోనే అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ నాటికి మహమ్మద్ షమీ అందుబాటులోకి వస్తాడని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. 'టీమిండియా సీనియర్ ఆటగాళ్లు పలువురు గాయాలతో బాధపడుతున్నారు. వారంతా తిరిగి జట్టులోకి రావాలని ఆశిస్తున్నా.

# విశ్వ క్రీడా సంబరాలు ప్రారంభం

పారిస్ ఒలింపిక్స్ 33వ ఎడిషన్ ప్రారంభ వేడుకలకు సర్వం సిద్ధమైంది! ఒలింపిక్స్‌లో తొలిసారిగా స్టేడియం బయట ఓపెనింగ్ సెర్మనీ జరుగుతుండగా అథ్లెట్ పరేడ్ సెయిన్ నదిపై జరుగనుంది.కాగా, భారత కాలమానం ప్రకారం 11 గంటలకు ప్రారంభం కానున్న ఈ ప్రారంభ వేడుకలో దాదాపు 10,000 మందికి పైగా ఒలింపిక్ పాల్గొననున్నారు.కాగా, ఈ ప్రారంభ వేడుకల సందర్భంగా అథ్లెట్ల పరేడ్‌లో భారత్ తరుపున పివి సింధు, ఆచంట శరత్ కమల్ తొలిసారి ఫ్లాగ్-బేరర్లుగా ఉండనున్నారు. వీరి నేతృత్వంలోని పాల్గొనే బృందంలో 12 క్రీడా విభాగాలకు చెందిన 78 మంది అథ్లెట్లు, అధికారులు ఉంటారు.సింధు, శరత్ కమల్‌లతో పాటు ఆర్చర్ దీపికా కుమారి, బాక్సర్ లోవ్లినా బోర్గోహైన్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ మానికా బాత్రా, టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న వంటి ప్రముఖ క్రీడాకారులు ఉన్నారు. ఇక, మల్టీ స్పోర్ట్స్‌లో 47 మంది మహిళలు సహా 117 మంది అథ్లెట్లు భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.



# నాకోసం అమ్మ తాళిబొట్టు కుదువ పెట్టింది.. తల్లిదండ్రులు గర్వపడేలా చేస్తా

ఒలిపింక్స్‌లో కోట్లాదిమంది భారతీయుల ఆశల్ని మోస్తున్న అథ్లెట్ల బృందం పతకాల వేటకు సిద్ధమైంది. టోక్యోలో 7 పతకాలతో తిరిగొచ్చిన భారత అథ్లెట్లు, క్రీడాకారులు ఈసారి రెండంకెలపై గురి పెట్టారు.ఈసారి పారిస్ వెళ్లిన స్క్వాడ్‌లోని యువకెరటాల్లో కొందరు మెడల్‌పై ఆశలు రేపుతున్నారు. వీళ్లలో తెలుగు కుర్రాడు బొమ్మదేవర ధీరజ్ ఒకడు. ఎన్నో కష్టాలను దాటి తన కలల కెరీర్ అయిన ఆర్చరీలో రాణిస్తున్న ధీరజ్ ఇప్పుడు విశ్వ క్రీడల్లో తన సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు.గురి తప్పని విలుకాడిగా పేరొందిన ధీరజ్ ఒలింపిక్ జర్నీ వెనుక కన్నీళ్లు తెప్పించే కష్టాలు, మొక్కవోని సంకల్పం దాగున్నాయి. చాలా కొద్దిమందికే తెలిసిన అతడి నేపథ్యాన్ని ధీరజ్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు. 'ఆర్చర్‌గా నేను రాణించడంలో అమ్మానాన్నా పాత్ర ఎంతో ఉంది. నాకు కొత్త విల్లు, బాణాలు కొనిచ్చేందుకు అమ్మ రేవతి తన తాళిబొట్టును తాకట్టు పెట్టింది. ఇక మా నాన్న శ్రావణ్ కుమార్ వ్యాపారంలో చాలా నష్టపోయారు. దాంతో, ఒకదేశలో మేము సర్వం కోల్పోయాం. అంతటి కష్టంలోనూ ఆయన నన్ను ప్రోత్సహించారు. అందుకని ఒలింపిక్స్‌లో నా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలనుకుంటున్నా' అని ధీరజ్ తెలిపాడు. **పురాణ కథలే ప్రేరణగా..** ధీరజ్ సొంతూరు అంధ్రప్రదేశ్‌లోని విజయవాడ. బొమ్మదేవర శ్రావణ్ కుమార్, బొమ్మదేవర రేవతి దంపతులకు 2001లో ధీరజ్ జన్మించాడు. తండ్రి ఆర్చరీ ఆసోసియేషన్ ఆఫ్ ఇండియాలో టెక్నికల్ ఆఫీసర్. అమ్మ ఓ స్కూల్లో టీచర్. చిన్నవయసులోనే రామాయణ, మహాభారతం వంటి పురాణ కథలు విని ఆర్చరీ మీద మక్కువ పెంచుకున్నాడు.**అమ్మానాన్నతో ధీరజ్..** 2006 నుంచి 2008 మధ్య చెరుకూరి వోల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ తీసుకున్నాడు. అక్కడ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ కార్యక్రమానికి ఎంపికయ్యాడు. ఈ క్రమంలో ఆర్థిక కష్టాలు అడ్డుపడినా సరే చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో, అంకురిత దీక్షతో ధీరజ్ ముందుకు సాగాడు.

# ఆసియా కప్ కు అడుగు దూరంలో టీమిండియా.. పాక్/లంకతో ఫైనల్ పోరు



ఆసియా కప్ లో భారత జట్టు జైత్రయాత్ర కొనసాగిస్తోంది. వరుస విజయాలతో ఏకంగా ఫైనల్లోకి దూసుకెళ్లింది. శ్రీలంక వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో శుక్రవారం దంబుల్లాలో బంగ్లాదేశ్ తో సెమీ ఫైనల్లో తలపడి.. పది వికెట్ల తేడాతో హర్మన్ ప్రీత్ కౌర్ సేన ఘనవిజయం సాధించింది. దర్జాగా ఫైనల్ లోకి దూసుకెళ్లింది. ముందుగా బౌలర్లు బంగ్లా ప్లేయర్ల ఆట కట్టించగా.. ఆ తర్వాత ప్రత్యర్థి జట్టు నిర్దేశించిన 81 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత ఓపెనర్లు సులువుగా చేదించారు. షఫాలి వర్మ (26), స్మృతి మందాన (55) ఆడుతూ పాడుతూ లక్ష్యాన్ని సాధించారు. కేవలం 11 ఓవర్లలోనే వీరిద్దరూ భారత జట్టును గెలిపించడం విశేషం.సెమి ఫైనల్ మ్యాచ్లో బంగ్లా జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే మైదానంపై ఉన్న తేమను భారత బౌలర్లు అత్యంత కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో బంగ్లా బ్యాటర్లు చాలా ఇబ్బంది పడ్డారు. ఫలితంగా 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి కేవలం 80 పరుగులు మాత్రమే చేయగలిగారు. బంగ్లా జట్టు సారథి నిగర్ సుల్తానా ఒక్కరే 32 పరుగులు చేయగలిగింది. చివర్లో వచ్చిన షోర్నా 19 పరుగులతో ఆకట్టుకుంది. ఇక మిగితా బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు. సింగల్ డిజిట్ కూడా చేయలేకపోయారు. భారత బౌలర్లలో రేణుకా, రాధా యాదవ్ చెరో మూడు వికెట్లు దక్కించుకున్నారు. పూజా వస్త్రాకర్, దీప్తి శర్మ తలా ఒక వికెట్ సాధించారు. ఒకానొక దశలో బంగ్లాదేశ్ జట్టు 50 పరుగులైనా చేయగలుగుతుందా అనిపించింది. ఎందుకంటే కీలక బ్యాటర్లు మొత్తం వెంట వెంటనే ఔట్ కావడంతో ఆ జట్టు స్కోరు ఏమాత్రం ముందుకు కదల లేకపోయింది. ఈ దశలో కెప్టెన్ నిగర్ సుల్తానా ఉన్నంతలో కాస్త భారత బౌలర్లను ప్రతిఘటించింది. అందువల్లే బంగ్లా ఆ మాత్రం స్కోర్ అయినా చేయగలిగింది. షోర్నా చివర్లో దూకుడుగా బ్యాటింగ్ చేయడంతో బంగ్లాదేశ్ 80 పరుగులైనా చేయగలిగింది. షోర్నా బ్యాటింగ్ చేస్తున్న క్రమంలో భారత ఫీల్డర్లు కొన్ని బంతులను అలానే వదిలేయడం విశేషం.81 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఆడుతూ పాడుతూ టార్గెట్ రీచ్ అయింది. 11 ఓవర్లలోనే 81 పరుగులు పూర్తి చేసి, విక్టరీ సాధించింది. ఈ విజయంతో ఫైనల్ దూసుకెళ్లింది. ఓపెనర్లు షఫాలి వర్మ 26, స్మృతి మందాన 55 దూకుడుగా బ్యాటింగ్ చేయడంతో బంగ్లా బౌలర్లు చేతులెత్తేశారు. షఫాలి కాస్త నిదానంగా అడగా.. స్మృతి మాత్రం ఆకాశమే హద్దుగా చెలరేగిపోయింది. ఇక ఈ విజయంతో భారత్ ఫైనల్ దూసుకెళ్లింది. అయితే రెండవ సెమీస్ మ్యాచ్లో శ్రీలంక పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. ఈ పోరులో గెలిచిన జట్టుతో భారత్ ఈనెల 28న ఫైనల్ మ్యాచ్ ఆడుతుంది. ఒకవేళ శ్రీలంక మీద పాకిస్తాన్ గెలిస్తే ఫైనల్ పోరు మరింత ఆసక్తికరంగా మారుతుంది. కాగా ఇప్పటికే లీక్ దశలో పాకిస్తాన్ జట్టును భారత మహిళల జట్టు 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఇప్పటివరకు ఈ టోర్నీలో ఓటమి అనేది లేకుండా ఫైనల్ దాకా వచ్చిన భారత జట్టు.. ఫైనల్ లోనూ అదే ఒరవడి కొనసాగించి.. కప్ దక్కించుకోవాలని భావిస్తోంది.ఇక మరో సెమీఫైనల్ లో పాకిస్తాన్ ఉమెన్ జట్టు శ్రీలంక ఉమెన్ జట్టుతో తలపడుతోంది. ఈ మ్యాచ్ లో పాకిస్తాన్ ఉమెన్ నిర్ణీత 20 ఓవర్లలో 140 /4 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో శ్రీలంక గెలిచే అవకాశం కనిపిస్తోంది. సొంత దేశంలో జరుగుతుండడంతో లంకకు ఈ మేరకు అడ్వంటేజ్ ఉంది. దీంతో టీమిండియాతో ఫైనల్ లో తలపడేది పాకిస్తాన్ నా?/ శ్రీలంకనా? అన్నది ఈ రాత్రికి తేలిపోతుంది.





# కొత్త వ్యాపారంలోకి నటుడు కృష్ణుడు ఫ్యామిలీ.. ప్రభాస్ పెళ్లి షాపింగ్ ఇక్కడే చేస్తానన్న శ్యామలమ్మ




శేఖర్ కమ్ముల తెరకెక్కించిన హ్యాపీడేస్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నవారిలో కృష్ణుడు కూడా ఒకరు. దీని తర్వాత పలు ల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా కనిపించిన అతను వినాయకుడుతో హీరోగా మారాడు.ఈ మంచి విజయం సాధించింది. హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పదులు ల్లో నటించిన కృష్ణుడు ఆ మధ్యన పొలిటికల్ కామెంట్స్ తో వార్తల్లో నిలిచారు. అయితే ఇప్పుడు లు, రాజకీయాలకు రెండింటికీ దూరంగా ఉన్నారు. ఆయన చివరిగా 2019 లో హల్ చల్ అనే లో నటించారు. అప్పటి నుంచి ఇండస్ట్రీకి దూరంగానే ఉన్న కృష్ణుడు ఇప్పుడు కొత్త బిజినెస్ స్టార్ట్ చేశాడు. ఆయన భార్య గాయత్రి మరొకరితో కలిసి చీరల వ్యాపారం ప్రారంభించారు. జరివరం అనే పేరు మీద శుక్రవారం (జులై 26)న హైదరాబాద్ లో స్టోర్ ఓపెన్ చేశారు. ఈ షాప్ ఓపెనింగ్ కి ప్రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవి, పలాస, ఆపరేషన్ రావణ్ ల హీరో రక్షిత్ అట్లూరి, అలాగే హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అతిథులుగా హాజరయ్యారు. రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. అనంతరం అభిలాష రెడ్డి, గాయత్రిలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవి తన కుమారుడి పెళ్లిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.'జరివరం స్టోర్ కు నన్ను అతిథిగా ఆహ్వానించినందుకు చాలా సంతోషంగా ఉంది. నాకు పర్సనల్ గా పట్టు చీరలు అంటే చాలా ఇష్టం. కృష్ణంరాజు గారు నాకు కొన్న ఫస్ట్ చీర కంచి పట్టు చీరనే. ఈ స్టోర్ లో ఆ కలెక్షన్స్ చాలా బాగున్నాయి. ప్రభాస్ పెళ్లి దుస్తులు కూడా ఈ జరివరం స్టోర్ నుంచే కొంటాను' అని చెప్పుకొచ్చారు శ్యామలమ్మ. ఇదే సందర్భంగా మేయర్ గద్వాల విజయ లక్ష్మి మాట్లాడుతూ.. 'ఇక్కడ కలెక్షన్స్ బాగున్నాయి. లేడీస్ కు ఇక్కడి కలెక్షన్స్ చాలా బాగా నచ్చుతాయనుకుంటున్నాను. మ్యారేజ్ డ్రెస్ లే కాకుండా ఫాన్సీ డ్రెస్సులు కూడా ఈ స్టోర్ లో ఉన్నాయి' అని చెప్పుకొచ్చారు.ఇక నటుడు కృష్ణుడు మాట్లాడుతూ.. 'అభిలాష రెడ్డి, నా భార్య గాయత్రి కలసి ఈ జరివరం స్టోర్ స్టార్ట్ చేశారు. ఈ కలెక్షన్స్ కోసం వాళ్లు చాలానే కష్టపడ్డారు. హైద్రాబాద్ లో మహిళలకు మంచి కలెక్షన్స్ ఇవ్వాలి అనే ఉద్దేశంతోనే ఈ జరివరం స్టోర్ మొదలుపెట్టారు. మమ్మల్ని ఆశీర్వదించేందుకు ఇక్కడకు వచ్చిన వారందరికీ ధన్యవాదాలు' అని తెలిపారు.







# బీ బోల్డ్ అంటున్న అంజలి.. ఫిఫ్టీన్ ఇయర్స్ ఇండస్ట్రీ అంటున్న శృతి



కెరీర్ లాంగ్ రన్ అంటే ఎలా ఉంటుందో తెలుసా? మమ్మల్ని అడగండి మేం చెబుతాం అంటున్నారు త్రిష అండ్ నయన్. వారిద్దరి కోవలోకే లేటెస్ట్ గా ఎంట్రీ ఇచ్చారు శ్రుతిహాసన్, అంజలి అండ్ అదర్స్..ఇన్నేళ్ల కెరీర్‌లో ఈ ముద్దుగుమ్మలు ఎలా సస్టయిన్ అవుతున్నారు.? శ్రుతిహాసన్ ఇండస్ట్రీలో 15 ఏళ్లు సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేసుకున్నారన్నది లేటెస్ట్ న్యూస్. బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టిన ఈ బ్యూటీ కెరీర్ స్టార్టింగ్‌లో బ్లాక్‌బస్టర్ హిట్స్ ఏం అందుకోలేదు.కెరీర్ లాంగ్ రన్ అంటే ఎలా ఉంటుందో తెలుసా? మమ్మల్ని అడగండి మేం చెబుతాం అంటున్నారు త్రిష అండ్ నయన్. వారిద్దరి కోవలోకే లేటెస్ట్ గా ఎంట్రీ ఇచ్చారు శ్రుతిహాసన్, అంజలి అండ్ అదర్స్.. ఇన్నేళ్ల కెరీర్‌లో ఈ ముద్దుగుమ్మలు ఎలా సస్టయిన్ అవుతున్నారు.?









## పవన్ కళ్యాణ్ మాజీ భార్యను ఘనంగా సత్కరించిన తెలంగాణ మంత్రి..

నేడు శుక్రవారం జులై 26న ప్రముఖ నటి, హీరో పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసింది. హైదరాబాదులో కొండా సురేఖ ఉన్న ఇంటికి వెళ్లిన రేణు దేశాయ్ అక్కడ వన్యప్రాణుల సంక్షేమం, పర్యావరణం, ఆధ్యాత్మిక రంగాలలో లాంటి అనేక విషయాలపై వారు చర్చించారు. ఇకపోతే రేణుదేశాయ్ భగవద్గీత ఫౌండేషన్ ఫర్ వెరీ స్టడీస్ చీఫ్ అడ్వైజర్ గా ఉన్న ఆవిడ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా నెలకొల్పిన గీత యూనివర్సిటీకి సంబంధించిన వివరాలను రేణు దేశాయ్ కొండా సురేఖకు వివరించింది.ఈ మాట ముచ్చట ముగిసిన తర్వాత రేణు దేశాయను కొండ సురేఖ ఘనంగా సన్మానించింది. పసుపు కుంకుమ, నూతన వస్త్రాలు, పూలు , పండ్లు అందజేసి ఆమెను సత్కరించింది. ఇకపోతే కొండా సురేఖ కూతురు కొండ సుస్మిత పటేల్ ప్రత్యేకంగా తెప్పించుకున్న గొలుసుని రేణు దేశాయికి ఆవిడ చేతులతో అలంకరించింది మంత్రి సురేఖ.ఈ సందర్భంగా రేణు దేశాయ్ కొండ కుటుంబ సభ్యులు ఆమెపై చూపించిన ప్రేమాభిమానాల పట్ల హర్షం వ్యక్తం చేసింది. ఇప్పటివరకు ఆవిడ కేవలం ఉన్నట్టుగా మాత్రమే కాకుండా జంతు ప్రేమికురాలుగా పర్యావరణ ప్రేమికు రాలుగా అనేక సామాజిక సేవా కార్యక్ర మాలు చేపడుతూ అందుకు సంబంధించి పలువురి దాతలు దగ్గర విరాళాలు కూడా సేకరించారు. రజక ఆవిడ సోషల్ మీడియాలో ఆమెపై వస్తున్న నెగిటివ్ కామెంట్స్ ట్రోలింగ్స్ కారణంగా ట్విట్టర్ ఫేస్బుక్ ఖాతాలను డియాక్టివేట్ చేసింది.








Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written